PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 29-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 88 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాల్లో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



● ట్రేడింగ్‌లో సరికొత్త శిఖరాలను తాకిన సెన్సెక్స్, నిఫ్టీ ● మిడ్‌క్యాప్ లాభపడగా, స్మాల్‌క్యాప్ సూచీ నష్టపోయిన వైనం ● బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లు.. ఆటో, మెటల్ షేర్లలో అమ్మకాలు

## హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష



● ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు
● ఈ వ్యవహారంలో హసీనా అవినీతికి పాల్పడినట్లు తేల్చిన కోర్టు

## అంతరిక్ష రంగంలో అపూర్వ

# అవకాశాలు

### కొత్త ఆలోచనలు,ఆవిష్కరణలు యువత శక్తికి ప్రతిబింబాలు




● ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో అగ్రగామిగా భారత్ ● కమ్యూనికేషన్, వ్యవసాయం, సముద్ర పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ అంచనాలకు భేషైన మార్గం ● యువ అంతరిక్షవాహకులు పవన్ కుమార్ చందన - నాగ భారత్ డకాకు అభినందనలు ● విశ్వసనీయత, సామర్థ్యం విలువలకు భారత శాస్త్రవేత్తలు ప్రతీకలు ● స్కైరూట్స్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## ఇండియా కూటమిలో

# భారీ చీలిక?

### 9 మంత్రి పదవులు వాళ్లకిచ్చేలా స్కెచ్

● విపక్ష ఎమ్మెల్యేలపై నితీశ్ కన్ను ● జనవరి 14 తర్వాత బీహార్‌లో మంత్రివర్గ విస్తరణ ● జేడీయూను అతిపెద్ద పార్టీగా మార్చుకునేందుకు సీఎం నితీశ్ వ్యూహం

బీహార్‌లోని విపక్ష ఇండియా (మహాగర్బంధన్) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.




## చొరబాటుదారులకు ఓటు హక్కు ఇచ్చేయాలా?

● ఆధార్‌కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు ● సంక్షేమ పథకాలను పొందేందుకు చట్టబద్ధ పత్రం మాత్రమే ● సర్‌ను సవాలు చేస్తూ పిటిషన్స్‌పై సుప్రీం విచారణ ● ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



## చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ 'ఎఫ్‌సీఆర్‌ఏ' కింద నమోదుకు కేంద్రం ఆమోదం



ప్రముఖ సినీనటుడు చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ను ఎఫ్‌సీఆర్‌ఏ కింద నమోదుకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపింది. విదేశీ విరాళాలు స్వీకరించేందుకు ట్రస్టుకు వీలు కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. ఛారిటబుల్ ట్రస్టు కింద బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంకు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం 2010 కింద నమోదు చేసుకుని ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతి తీసుకోవాలని ఇటీవల నిబంధనల్లో మార్పు చేశారు. నిబంధనల మార్పుతో చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ కేంద్రం అనుమతి కోరింది. ట్రస్ట్ విజ్ఞప్తికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆమోద ముద్రవేసినట్టు సమాచారం.

## విదేశీ పెట్టుబడులకు అనుకూలం

# తెలంగాణ

● జర్మన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు ● యూఎన్‌ఎస్‌డీ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని వెల్లడి

విదేశీ పెట్టుబడులకు తెలంగాణా అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు ఒక మంచి ఎకో సిస్టమ్ ను రాష్ట్రంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన జర్మన్ ఫ్రీడరిక్- ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు దా.సబీన్ ఫాండ్రిక్ , మిర్కో గుంథర్ , క్రిస్టోఫ్ మోహ్రే తదితరులకు రాష్ట్రం అమలు చేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను వివరించారు.




## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా

# రైజింగ్ 2047 పాలసీ




● సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ● పాలసీ డాక్యుమెంట్‌పై అధికారులకు పలు అంశాలతో దిశా నిర్దేశం ● హెల్త్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్ రంగాలు కీలకమని వెల్లడి

తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం నాడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించగా, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అజారుద్దీన్, సీతక్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు. హాజరైనారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలని సీఎం ఆదేశించారు.

## బీసీల రిజర్వేషన్లకు

# కట్టుబడి ఉన్నాం

● బీసీ సంఘాల పోరాటం మా మీద కాదు ● బీసీ బిల్లు ఆపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద పోరాటం చేయాలి ● రాజ్యాంగం ప్రకారం మా ప్రభుత్వం, పార్టీ నడుస్తోంది ● మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీ సంఘాల పోరాటం కాంగ్రెస్ పార్టీ మీద కాదని, బీసీ బిల్లు అపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మూడు విడతలుగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల కు మేము కట్టుబడి ఉన్నాము. బలహీన వర్గాల మీద కొన్ని రాజకీయ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయి. బిసి రిజర్వేషన్ల విషయం లో చట్ట బద్దంగా న్యాయ పరంగా మేము చేయాల్సిన అన్ని పనులు చేశాము.




## గ్రూప్-2 ర్యాంకర్లకు

# హైకోర్టులో ఊరట

తెలంగాణలో 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.




## పశువుల రక్షణ బాధ్యత మానవాళి

# ఆర్థికాభివృద్ధికి చేయూత




## బీసీల గొంతు నొక్కింది

# బీఆర్ఎస్సే

● కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం ● కేటీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

బీసీ రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతానికి తగ్గించిందన్న కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గురువారం నాడు ప్రజాభవన్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితోనే కుల గణన, రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేసిందని పేర్కొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

- వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం
- దేవాలయ చరిత్రలో గొల్ల కురుమలకు అత్యధిక ప్రాతినిధ్యం కల్పించిన తొలి కమిటీ
- బడుగు బలహీన వర్గాలకు 90% పదవులు ఇచ్చిన ప్రభుత్వం



మేకార్తి దినపత్రిక నవంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శైవ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక ఒరిస్సా మరియు చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు దినదిన అభివృద్ధి చెందుతూ ఆలయం ఇప్పుడు రీజినల్ జాయింట్ కమిషనర్ క్యాడర్ కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగింది .స్వామివారి కళ్యాణం డిసెంబర్ 14న నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఉన్న ట్రస్ట్ బోర్డ్ కాల పరిమితి డిసెంబర్ 6వ తారీకుతో ముగిస్తుంది డిసెంబర్ 14న జరిగే కళ్యాణంతో స్వామి వారి జాతర ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా జాతర నిర్వహించబడుతుంది ఈ దేవాలయానికి ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కానీ స్థానిక సంస్థల కు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ కొద్ది సమయంలో ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదు కాబట్టి బ్రహ్మోత్సవాల నిర్వాణ కోసం ఉత్సవ కమిటీ నీ నియమించడం జరిగింది. 14 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రతిపాదించగా దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇట్టి ప్రపోజల్ ను వెంటనే ఆమోదించి తక్షణం ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. కొమురవెల్లి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ కి సిద్దిపేట జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సిద్దిపేట డిసిసి అధ్యక్షులు ఆంక్ష రెడ్డి కి ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు మరియు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది .కొమురవెల్లి దేవాలయానికి 14 మంది సభ్యులతో కమిటీని ప్రతిపాదించగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఇద్దరు సభ్యుల పేర్లు ఆమోదించడం జరగలేదు 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో రెండు ఓసి లకు మరియు రెండు ఎస్సి వర్గాలకు మిగతా ఎనిమిది మంది బీసీ వర్గానికి చెందిన వారికి కేటాయించడం జరిగింది. ఆలయ చరిత్రలో ఎన్నడు లేని విధంగా గొల్ల కురుమలకు ఐదు మందికి అవకాశం కలిగించడం జరిగింది. ముఖ్యమంత్రి బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తానని మాట ఇచ్చి కోర్టులో వచ్చిన అడ్డంకులు మరియు ప్రతిపక్షాలు కల్పించిన అడ్డంకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించలేకపోయారు అయినా కూడా బీసీల పైన ఉన్న ప్రేమతో అభిమానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ పరంగా 42% టికెట్లు బీసీలకు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదే బాటలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి బీసీలకు మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇప్పుడు నియమించిన ఉత్సవ కమిటీలో 66% బీసీలను నియమించడం జరిగింది. అలాగే టెక్నికల్ ప్రాబ్లంతో నియామకం కాలేకపోయినా రెండు పేర్లు కూడా వెనుకబడిన వర్గాలమే దేవస్థాన చరిత్రలో బీసీలకు మరియు ఎస్సీలకు కలిపి దాదాపుగా 90% పదవులను కేటాయించాలి అనే మంచి దృక్పథంతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన పనికి జనగామ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ హర్షం వ్యక్తం చేస్తుండగా స్వార్థంతో కొంతమంది వ్యక్తులు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాళ్లు వాళ్లకు పదవులు వస్తేనే బీసీలకు పదవులు వచ్చినట్టుగా చిల్లర మాటలు మాట్లాడుతూ కుల రాజకీయాలు చేసి దేవస్థానాన్ని అగౌరపరిచే అప్రతిష్ట పాలు చేసే విధంగా అలాగే నియోజకవర్గ ఇన్చార్జి పైన చిల్లర మాటలతో తప్పుడు భాషతో మాట్లాడడం సిగ్గుచేటు ఒక సంవత్సర కాలం పాటు ట్రస్ట్ బోర్డు కు చైర్మన్ లేకపోవడం ఎవరి వల్ల ఏ కారణం వల్ల జరిగిందో తెలిసికూడా ఎలాంటి సిగ్గు లేకుండా దొంగే దొంగ మళ్లీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని చిల్లర భాష అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఇలాంటి భాషను వాడడం మానుకోవాలని దీనిపైన అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని నేరపూరిత రాజకీయాలు బెదిరింపులతో పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడం మానుకొని పార్టీ కార్యకర్తగా పనిచేసే దిశగా మెదులుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత చేర్యాల బ్లాక్ అధ్యక్షుడు మంజ మల్లేశం చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్మురవి జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి నర్మెట్ట అధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ బచ్చన్నపేట ఇంచార్జ్ హరిబాబు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్ జనగామ ప్యాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల యాదగిరి చెవిటి లింగం వంగాల కళ్యాణి నర్మేట మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు డి భాగ్యలక్ష్మి చేర్యాల ఏఎంసి డైరెక్టర్ బైతి శ్రీనివాస్ ప్రస్తుతం దేవాలయంలో ఉన్న ధర్మకర్తలు మరియు కొత్తగా నియమితమైన ఉత్సవ కమిటీ సభ్యులు కొమురవెల్లి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజ్ కొమురవెల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్ కొమురవెల్లి మండల కార్యదర్శి సార్ల లింగం రమేష్ కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల రాజు మాట్ల మురళి గుండ మహేష్ ఎనిశెట్టి కిరణ్ ఉప్పల వంశీ కొరిమి శ్రీనివాస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతల రమేష్ సోషల్ మీడియా యూత్ కన్వీనర్ ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లెళ్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

మేకార్తి దినపత్రిక, నవంబర్ 28 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థినిల భద్రతపై విద్యసంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు:జిల్లా షీ టీమ్.

మేకార్తి దినపత్రిక, నవంబర్ 28 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంద్రశిస్తూ గుడ్ టచ్/బ్యాడ్ టచ్ / ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి , వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి





- ప్లాస్టిక్ ను వినియోగించవద్దు
- సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల గీతానగర్ జడ్పీ హైస్కూల్లో జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన
- ఆలోచింపచేసేలా, ఆకట్టుకునేలా వివిధ ఎగ్జిబిట్స్

మేకార్తి దినపత్రిక, నవంబర్ - 28 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శు క్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు? వాటి వినియోగం, వచ్చే ఫలితాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచి అవగాహన వస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.సౌర విద్యుత్, పవన విద్యుత్, థర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోవడం లేదు.



మేకార్తి దినపత్రిక నవంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జాలపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్ లో బార్థాన్ రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారం యంత్రాంగం పట్టించుకో వడ్ల కొనుగోలు చేయక రైతులు అరిగోసా పడుతున్నారు. వాతావరణశాఖ రానున్న రోజుల్లో వర్షాలు ఉన్నాయి చెప్పిన నుండి రైతులు టెన్షన్ గురి అవుతున్నారు. అధికారులకు గ్రామ రైతులు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదు .వాళ్ళకి 24గంటలో బారథన్ ఇప్పించలని రైతులు పక్షాన గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అధికారుల డిమాండ్ చేశారు .ప్రభుత్వం తులను పట్టించుకోవడం లేదు తక్షణమే రైతులకు బార్డన్ ఇప్పించాల్ని ప్రభుత్వన్ని కొరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చొప్పరీ వర లక్ష్మి సాగర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తోపుడుబండ్ల వ్యాపారస్తులు

## ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలి

మేకార్తి దినపత్రిక నవంబర్ 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిపి ఆదేశానుసారం సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని సుభాష్ రోడ్ ఏరియా నందు తోపుడుబండ్ల యజమానులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకునడానికి అనువైన ప్రదేశాలు చూపించడం జరిగినది. ఇట్టి వ్యాపారులు చూపించిన ప్రదేశాలలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మాత్రమే వ్యాపారం చేసుకొనగలరు. అలా కాకుండా ఇతర ప్రాంతాలలో వారు వ్యాపారం చేయుచు, ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించిన యెడల అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలియజేయడం జరిగింది.

# టిజేయు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మండల అధ్యక్షులుగా బరిగెల రమేష్ ఎన్నిక.



మేకార్తి దినపత్రిక నవంబర్ 28 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టిజేయు )వ్యవస్థాపకులు కప్పర ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి. ఆదేశాల మేరకు టీజేయు సలహాదారు యేడబోయిన శంకర్ అధ్యక్షతన గంభీరావుపేట మండల టిడీజే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా బరిగెల రమేష్, ఉపాధ్యక్షులుగా తోక దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా బట్టు ప్రవీణ్, కోశాధికారిగా గెరిగంటి రామస్వామి, కార్యదర్శులుగా బాబు లను నియమించారు. ఈ కార్యక్రమంలో కూర సురేష్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



మేకార్తి దినపత్రిక నవంబర్ 28 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి
తాంసి, భీంపూర్ నాయకుల అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్థానిక ప్రజలంతా కేసీఆర్ జ్ఞాపకం లో ఉన్నారు. కారు వస్తే కరువు పోతుంది అని అన్నారు .బి. అర్.ఎస్.అభ్యర్థులను తప్పకుండా గెలిపించి తీరాలి అని అన్నారు.

## బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టాలి.

**- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

మేకార్తి దినపత్రిక నవంబర్ 28:
రోజురోజుకు కనుమరుగవుతున్న బిసి జాతుల వృత్తులను కాపాడి బీసీ సమాజాన్ని అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో పెట్టి 70 కోట్ల మంది బీసీలకు న్యాయం చేయాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం సైనిక్పురి, దోమలగూడలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ సమాజంలో 60 శాతం ఉన్న బీసీలు వెనుకబడిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పావని రెడ్డి, జయరాజ్, తాటికొండ శ్రీనివాస్ చారి, చర్లపల్లి మనోజ్ కుమార్, వల్లబోజు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనర్ తో ఫోన్ -ఇన్ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక నవంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో "పోలీస్ కమీషనర్ తో ఫోన్-ఇన్" కార్యక్రమం వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుంది.ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు.ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667407 , 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చు.ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని కోరడమైనది.



## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: జిల్లా ఎస్పీ.

**- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి**



మేకార్తి దినపత్రిక, వేములవాడ
సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు,వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని,నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారులి.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వట్టెముల , నుకలమర్రి గ్రామలలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సి.ఐ,ఎస్.ఐ లతో కలసి పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద %దీచీ% 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మండల్ కోడ్ అఫ్ కాంటాక్ట్ ) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి పర్యటన



మేకార్తి దినపత్రిక నవంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ములుగు మండలం వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. ఈ రోజు ఇప్పటివరకు 96 వాహనాల తనికి చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. తనికి రిజిస్టర్ లో సంతకం చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని మొత్తం ప్రక్రియ వీడియో లో తియ్యాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని శిబిర అధికారులను ఆదేశించారు. శిబిరం వలన ట్రాఫిక్ జామ్ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న తిమ్మాపూర్ క్లస్టర్ లో తునికిబొల్లారం, చిన్న తిమ్మాపూర్, జప్తి సింగయపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏం పి డి ఓ కలెక్టర్ కి తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతిదీ క్లుప్తంగా తెలపాలి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. నిన్నటి రోజు నామినేషన్ వివరాలు పరిశీలించారు. ప్రతి రోజు టి పోల్ లో వివరాలు అప్డేట్ చెయ్యాలి. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే గ్రామీణాభివృద్ధి మరింత బలపడుతుంది ఆడే గజేందర్





మేకార్తి దినపత్రిక నవంబర్ 28
ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి
తాంసి మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి తో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే గ్రామీణాభివృద్ధి మరింత బలపడుతుందని ప్రతి గ్రామపంచాయతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండటం, గ్రామాలంతా ఇందిరమ్మ సంబరాలతో మార్మోగుతున్నాయని తెలిపారు. అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం సరఫరా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 లకే వంట గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గ్రామస్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆడే గజేందర్ తెలిపారు.గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం అందించే రూ.10 లక్షల నిధులతో పాటు, తనకు వచ్చే నిధుల్లోనూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే ఆ పంచాయతీకి అదనంగా రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఆడే గజేందర్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మునికి 132వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ముదిరాజ్ మండల సంఘం నాయకులు.

**- గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్**



మేకార్తి దినపత్రిక నవంబర్ 28
గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో, మహాత్మా జ్యోతిబాపూలే 132వ వర్ధంతి వేడుకలు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జ్యోతిరావు పూలే నిర్వహించిన ఆలోచన విధానం అంటరానితనం అక్షరాస్యత సామాన్య పౌరుడికి సమానత్వం కల్పించేందుకు రిజర్వేషన్లు ఉండాలని ఆలోచన విధానాన్ని అందరు కూడా తూచా తప్పకుండా పాటించాలని ఆచరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు శివంది దేవేందర్ మండల గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్ కోశాధికారి తోక దేవదాస్ మండల మత్స్యశాఖ అధ్యక్షులు నాగారం దేవేందర్ చాత్ర బోయిన బాలయ్య దండ బోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల భద్రతపై విద్యసంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు:జిల్లా షీ టీమ్.

మేకార్తి దినపత్రిక నవంబర్ 28 గంభీరావుపేట మండల రిపోర్టర్
జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంద్రశిస్తూ గుడ్ టచ్/బ్యాడ్ టచ్ / ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో %ఖ్గానూ% పాఠశాలను శుక్రవారం రోజున సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి , వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## స్థానిక సంస్థ లోగులాబీ జెండా ఎగిరేద్దాం

మేకార్తి దినపత్రిక నవంబర్ 28 గంభీరావుపేట మండల రిపోర్టర్

**బిఆర్ఎస్ ముస్తఫా నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు**

ఈరోజు ముస్తఫా నగర్ గ్రామంలో వచ్చే సర్పంచ్ ఎన్నికల భాగంగా ముస్తఫా నగర్ బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు గారి ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మన గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నీ మన అందరం కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించాలని నర్సింగరావు మాట్లాడారు సీనియర్ నాయకులు బండ రమేష్ శివంది దేవేందర్ దోమకొండ హనుమయ్య సుద్దాల సత్తయ్య బండ రవికుమార్ యూత్ అధ్యక్షులు బండ విష్ణుమాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బండవిష్ణు చిలుక నందు బండ ప్రభాకర్ మల్యాల సురేందర్ బండ అంజయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సోషల్ మీడియాలో వార్తలపై స్పందించిన హౌసింగ్ డి.ఈ

**- అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణం కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు**

**- గృహ నిర్మాణం విషయంలో అవతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**

గృహ నిర్మాణ శాఖ సంబంధించిన ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు ఆయా వార్డు గ్రామ సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ డి లక్ష్మోజి నాయక్ తెలిపారు పలువురు విలేకరులతో ఆయన మాట్లాడుతూ నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గలలో ఇన్చార్జి బాధ్యతలు ప్రభుత్వం ఆదేశాలతో ఆయా మండలాల్లో జరిగే గృహ నిర్మాణ పనుల పై క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తున్నానని ఆయా ప్రాంతాల్లో ఫీల్డ్ వర్క్ పై ఏం జరుగుతుందో తెలుసుకొని సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా ప్రాంతాల్లో సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం చేస్తూ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్టు ఆయన తెలిపారు, ఇటీవల పలువురు సోషల్ మీడియా వ్యక్తులు హౌసింగ్ డిఇ ఇన్చార్జి బాధ్యతలపై పలు గ్రామాలలో జరిగే పనులు పరిశీలనకు వెళ్ళినప్పుడు కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు తీసి వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలు చేస్తూ వార్తల రాయటం పై ఒకంత బాధాకరంగా




ఉన్నదని తన ఆవేదనను వ్యక్తపరిచారు సొంత నివాస స్థలం కలిగి ఉండి పక్కా గృహాలు లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క పక్కా గృహాలు నిర్మాణాల కొరకు నందిగాం డివిజన్ పరిధిలో లబ్ధిదారులు ఎవరైనా ఉంటే ఈ నెల 30వ తారీకు లోపు మీకు సంబంధించిన సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు గతంలో గృహ నిర్మాణ విషయంలో బిల్లులు చేయిస్తామని కానీ ప్రస్తుత గృహ నిర్మాణాల కొరకు అనుమతులు ఇప్పిస్తామని గాని ఎవరైనా లబ్ధిదారుల దగ్గర అవకతోకలకు పాల్పడినట్లయితే అట్టి సమాచారం ఇవ్వాలని కోరారు గృహ నిర్మాణ సంస్థలో ఏడు మండలాల్లో అధికారులు గానీ క్రింది స్థాయి సిబ్బంది గానీ లబ్ధిదారుల దగ్గర నుండి ఎలాంటి ప్రతిఫలాలు ఆశించకుండా పనిచేస్తున్నామని తెలిపారు ఎవరైనా అవతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు ఇప్పటివరకు నందిగామ డివిజన్ పరిధిలో 3438 మంది గృహ నిర్మాణాల కోసం అర్జీ పెట్టుకున్నారని డి ఈ లక్ష్మోజి నాయక్ తెలిపారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గృహ నిర్మాణాల కోసం ఆయా గ్రామాలలోని సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు

# నూతన జిల్లా కమిటీ ఎన్నిక..

**- బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) జిల్లా మహాసభలు విజయవంతం..**

**- బీడీ యజమానుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**

బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా మహాసభ గురువారం కామారెడ్డి పట్టణంలో జరిగిన ఈ మహాసభకు అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ హాజరయ్యారు బీడి యూనియన్ జిల్లా నాయకులు



సత్యం అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని బీడీ కార్మికులు ప్యాకర్స్ బట్టివాలా చాటన్ కార్మికులు టికెదారులు హాజరయ్యారు. లి31 మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది. బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గా కర్నూలు సత్యం , కోశాధికారిగా కుమ్మరి శ్రీహరి, ఉపాధ్యక్షులుగా రాణి, పురుషోత్తం, మహాదేవ్ సునీత, సహాయ కార్యదర్శులుగా మంజుల, రాజశ్రీ, లక్ష్మి, శంకర్ , చక్రపాణి, సునీత, నర్సింలు, ప్రచార కార్యదర్శిగా బాల్నర్సు లతో పాటు 17మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక అయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ బీడీ కార్మికులను కంపెనీ యజమానులు అనేక రకాల దోపిడీ పద్ధతులలో దోపిడీ చేస్తూ కార్మికుల కష్టార్జితాన్ని లాగేసుకుంటున్నారని అన్నారు యజమానుల దోపిడీకి టేకేదారులు సహకారం ఇవ్వకూడదని అన్నారు.అన్ని బీడీ కంపెనీలు కూడా ఆకు మంచిది ఇవ్వకుండా ముక్కిపోయిన ఆకు బూజు పట్టిన ఆకు చెదలు తిన్న ఆకు ఇట్లాంటి కరాబాకు ఇచ్చి మంచి బీడీలు కావాలని కార్మికులను వేధిస్తున్నారని ఈ వేధింపులు ఆపాలని లేదా మంచి ఆకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కొన్ని బీడీ కంపెనీలు వాళ్ల ఉత్పత్తులు కురుకురేలు స్వీట్లు లాంటివి కచ్చితంగా కార్మికులు బలవంతంగా అంటగడుతూ మార్కెట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఈ పద్ధతిని కూడా ఆపాలని కోరారు కార్మికులను దోపిడీ చేస్తున్న అలాగే సరైన పని ఇవ్వకుండా ఎనిమిది రోజులు 12 రోజులు మాత్రమే పని ఇస్తున్న కంపెనీ లేవవుతుందో వాళ్లకు 26 రోజులు కనీస పని కల్పించాలని డిమాండ్ చేశారు కార్మికుల శ్రమ దోపిడీ పది రూపాయల పేరుతో 9 రూపాయల పేరుతో వారానికి మూడు గంటలే అనే పేరుతో ఈ నెలకి 8 రోజుల పని పేరుతో జరుగుతుందని ఈ పద్ధతులు మార్చుకోకపోతే కంపెనీ యజమానులకు కార్మిక పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలి వస్తుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- కాంగ్రెస్ కార్యకర్తలు పంచాయతీ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి- కొత్వాల**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**

పాల్వంచ:కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండల,పట్టణ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు.స్థానిక అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం 2 లక్షల రుణ మాఫీ,ఎకరానికి 12 వేల రూపాయల రైతు బరోసా, రైతు బీమా, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు,సన్న ధాన్యం పై క్వింటాకు 500 రూ// బోనస్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.మహిళల కోసం ఉచిత రవాణా సౌకర్యం పొదుపు గ్రూపులకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ, సబ్సిడీ పై గ్యాస్ పంపిణీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డుల పంపిణీ,రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు.త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సమరానికై సిద్ధం కావాలన్నారు.కాంగ్రెస్ లో పొదెం పూర్ణ పాల్వంచ మండలం పరిధి లోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్) గ్రామానికి చెందిన పొదెం పూర్ణాచందర్ రావు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కొత్వాల,యర్రంశెట్టిల నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ బరిపటి వాసుదేవరావు,మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్టిఏ మెంబెర్ బాదర్ల జోషి,పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్, దేవీలాల్,పైడిపల్లి మహేష్,ఉండేటి



శాంతివర్ధన్,దార చిరంజీవి,లింగ్యా నాయక్,బ్రహ్మచారి,అరుణా రెడ్డి,డిష్ నాగేశ్వర రావుఎస్ కే చాంద్ పాషా,వై వెంకటేశ్వర రావు,ధర్మసోత్ ఉపేందర్,వాసం మంగయ్య,సామా జనార్ధనరెడ్డి,గంధం నరసింహారావు,భద్రా రెడ్డి,అజ్మీర జగదీష్ భూక్యా గిరిప్రసాద్,బానోత్ గిరి,భావ్ సింగ్,ఎస్ కే భాషా,మాలోత్ కోటి నాయక్,వాసుమల్ల సుందర్,బోశెట్టి సాంబయ్య,బండి ఉదయ్,కొత్తపల్లి రవి,కటుకూరి శేఖర్,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిలోకి మహిళల భారీ చేరికలు

**- సైదాపూర్ మండల ఘనపూర్‌లో ఉత్సాహభరిత సభ్యత్వ కార్యక్రమం**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో జాగృతి సభ్యత్వ డ్రైవ్‌లో మహిళలు భారీగా చేరారు. మండల మహిళా నాయకులు సుద్దాల రజినీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు జాగృతిలో చేరగా, వారికి జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. గడప స్వరూప, పిట్టల సంగీత, కాసర్ల పద్మ, తాళ్లపల్లి విజయ, కుట్ల రామ్య, బాసరాజు లావణ్య, శాంతావ్వ, అందె లక్ష్మీ, కుమారస్వామి, తిరుపతి, లత, సుద్దాల మంజుల తదితరులు జాగృతిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణ, మహిళల సమస్యల పరిష్కారం కోసం జాగృతి నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ సాధన కోసం కవిత ఢిల్లీలో చేసిన పోరాటం ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లని తెలిపారు. గ్రూప్ విద్యార్థులు, నిరుద్యోగులు, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా జాగృతి ఉద్యమాలు కొనసాగుతోందని చెప్పారు.రాష్ట్రంలో జాగృతి



కార్యాలయాలు జనతా గ్యారేజ్ లా పనిచేస్తున్నాయన్నారు. ప్రజలు కవితక్కకు చెబితేనే సమస్యలు పరిష్కారం కాగలవన్న నమ్మకం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం అవసరమని ప్రజలు కోరుకుంటున్నారని హరిప్రసాద్ అన్నారు.కార్యక్రమంలో సైదాపూర్ మండల జాగృతి ఇంచార్జ్ హస్నాబాద్ రాజ్‌కుమార్, మహిళా విభాగం నాయకురాలు జంగా అపర్ణ, ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం మహనీయుడు

**- మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి**

**- మహనీయుడికి ఘన నివాళులు !!**

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోళ్ల నవజీవన్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సంఘసంస్కర్తగా, సామాజిక సంస్కరణకు మార్గదర్శకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన, సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత, దేశంలో స్త్రీలందరికీ విద్య దక్కాలని తన భార్యనే ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశ సామాజిక చరిత్రలో అత్యంత దూరదృష్టి కలిగిన మహానుభావుల్లో మహాత్మ జ్యోతిరావ్ గోవింద్రావ్ పూలే ఒకరు. ఆయన జన్మించిన శతాబ్దంలో సమాజం అంధకారంలో మునిగిపోయి ఉండగాఅగ్రవర్ణ ఆధిపత్యం, అణచివేత, దాస్యబంధం, అజ్ఞానం, ఆడపిల్లలపై వివక్షఇవి అన్నీ భారత భూమిని కమ్ముకున్నాయి. అలాంటి కాలంలో "సమాన హక్కులు %-% సమాన విద్య %-% సమాన మనుష్యత" అనే వెలుగురేఖను చూపిన విప్లవకారుడు మహాత్మ పూలే. సామాజిక విప్లవానికి పునాది: పూలే పుట్టింది చిన్న కులంలో, సాధారణ కుటుంబంలో. కాని వారి దృష్టి అసామాన్యం. "మనిషి మనిషికి దాసుడై ఉండకూడదు" అనే మహోన్నత భావాన్ని ఆయన జీవితాంతం ఆచరించారు. మనుషులను కులం లేదా జన్మ ఆధారంగా కాదుపని, నైతికత, హృదయ విశాలత ఆధారంగా అంచనా వేయాలన్నది ఆయన నమ్మకం.మహిళా విద్యకు తొలి జ్యోతి: ఆడపిల్లలకు విద్య అనేది ఆ కాలంలో అసాధ్య విషయం.కానీ పూలే%-%సావిత్రీబాయి దంపతులు భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు.సావిత్రీబాయి పూలే మొదటి మహిళా గురువు అయ్యారు.వారి ఈ చర్య సామాజిక చరిత్రలో ఒక మహా విప్లవం. దళిత పేదల విముక్తికి ఓ దీపస్తంభం: పూలే కేవలం విద్య మాత్రమే కాకుండా: శుద్ర అతిశూద్రుల హక్కుల కోసం పోరాడారు బలహీన వర్గాలనుంచి బాల్య వివాహం తొలగించడానికి కృషి చేశారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి "సమానత్వం" అనే భావనను ప్రజల్లో నింపారు దేవదాసి వ్యవస్థ, కులవివక్ష, మత ఆధిపత్యంపై తీవ్ర విమర్శలు చేశారు వారి విప్లవం ౦ విద్య, సమానత్వం, స్వాభిమానంపై ఆధారితం పూలే చెప్పిన మాట: "విద్య లేకుండా మనిషి చీకట్లోనే ఉంటాడు. విద్య ద్వారా సమాజం విముక్తి పొందుతుంది."ఈ మాట ఎంత శాశ్వతమో నేటికీ మనంఅనుభవిస్తున్నాం.నిజమైన మహాత్ముడు : అంబేద్కర్ కూడా పూలే గురించి ఇలా అన్నారు:"పూలే నాకు గురువు. నా మార్గానికి వెలుగు ఆయనదే."పూలే ఆలోచనలు రాబోయే దళిత బహుజన ఉద్యమాలకు పునాది వేశారు.అందుకే ఆయనను "మహాత్మ" అని ప్రజలే కీర్తించారు.ఇప్పటికీ కుల వివక్ష, మహిళలపై అన్యాయం, విద్యలో అసమానత్వం పూర్తిగా తొలగలేదు.అందుకే పూలే చూపిన దారివిద్య, సమానత్వం, సత్యశోధన, మానవతా భావయినేటికీ అత్యంత అవసరం.మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ఒక మానవతా కావ్యం.అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం భారత సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తి 135 వ వర్ధంతి సందర్భంగా ఆ మానవతావాది సామాజిక దేశ సేవలను స్మరించుకుందాం,వారికి ఘనమైన నివాళులు. జోహార్ మహాత్మ జ్యోతిబాపూలే, జోహార్! జోహార్!

## పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించకుండా, జీవో 46 తో జరిపే ఎన్నికలతో రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారనీ నిరసిస్తూ హైద్రాబాద్ గన్ పార్క్ వద్ద విద్యార్థుల ధర్నా!



**మేకార్తి దినపత్రిక**

46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరపడాన్నీ వ్యతిరేకిస్తూ,విధ్యార్థులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా పాల్గొన్న బీసీ జేఏసి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య, జేఏసీ నేతలు కృష్ణ మోహన్,కొండ దేవయ్య, పొలాస నరేందర్! చట్టబద్ధంగా ,రాజ్యాంగ బద్దంగా బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు బీసీ పోరాటం ఆపేది లేదు!అర్.కృష్ణయ్య! కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాకే ఎన్నికలు జరపాలని డిమాండ్!వకులబరణం కృష్ణ మోహన్! ఎన్నికలొస్తేనే బీసీలు గుర్తోస్తున్నారు!ఎరుదాటాక తెప్పెను తగుల బెట్టినట్లుగా,చేసిన వాగ్దానాలను విస్మరిస్తున్నారు!కొండ దేవయ్య,పొలాస నరేందర్ బీసీ నేతలు! గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని,రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు అయ్యాకే ఎన్నికలు జరిపిస్తామని పలు మార్లు హామీలు ఇచ్చి,ఇప్పుడు రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆమోదం తెలపడం లేదని,కోర్టులు అడ్డుచెబుతున్నాయని ,చట్టబద్ధ రిజర్వేషన్లను ప్రక్కకు పెట్టి,46 జీవోతో పంచాయతీ ఎన్నికలు 42 శాతం పార్టీపర రిజర్వేషన్లతో ఇస్తామని చెప్పి ఎన్నికలు జరుపుతుండడాన్ని నిరసిస్తూ ఈ రోజు హైద్రాబాద్ గన్ పార్క్ వద్ద విద్యార్థులు చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపి ధర్నాలో అర్.కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్,వకులాబరణం కృష్ణ మోహన్ మాజీ బీసీ కమీషన్ చైర్మన్,కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇన్చార్జి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు. పార్టీ గుర్తులు లేని, బీ ఫారాలు లేని పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం పార్టీపర రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని, పార్టీ పర రిజర్వేషన్లు వద్దే వద్దని ,రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఎం రేవంత్ ను అర్.కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్ డిమాండ్ చేశారు. వకులబరణం కృష్ణ మోహన్ మాజీ బీసీ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ,46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలు గత 23 శాతం రిజర్వేషన్లు కూడా చెందడం లేదని,కేవలం 17 శాతం మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కడం ,బీసీ రిజర్వేషన్లకు కావాలని తూట్లు పొడుస్తున్నారన్నారు.కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం, పొ లాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జి లు మాట్లాడుతూ,పంచాయతీ ఎన్నికలు జరుపక పోవడంతో కేంద్రం నుండి గ్రామాల అభివృద్ధికి రావాల్సిన సుమారు 3000 కోట్ల రూపాయలు ఆగాయన్న కుంటి సాకుతో 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర అన్యాయం చేశారని,కేంద్రం,కోర్టులు రిజర్వేషన్లకు అడ్డు పడుతున్నాయని చెప్పడం సరైంది కాదని,రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనున్న మంత్రి వర్గంలో,నామినేటెడ్ పోస్టుల లో జనాభా దామాషా ప్రకారం ఎందుకు రిజర్వేషన్లు కల్పించడం లేదని ప్రభుత్వాన్ని దేవయ్య,నరేందర్ లు ప్రశ్నించారు.

# డిజిటల్ మీడియాకు కూడా అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్ట్‌లుగా కేంద్ర గుర్తింపు

**– తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు**



మేకార్తి దినపత్రిక నవంబర్ 28

పాత్రికేయుల నిర్వచనాన్ని కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. ఇప్పటి వరకు ప్రింట్ మీడియాకే పరిమితమైన వర్కింగ్ జర్నలిస్ట్ హోదాలోకి డిజిటల్ మీడియా, వెబ్ పోర్టల్స్, టీవీ న్యూస్, రేడియో జర్నలిస్టులు కూడా అధికారికంగా చేర్చబడ్డారు. దీంతో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా రంగంలో పనిచేసే లక్షలాది పాత్రికేయులు కార్మిక చట్టాల పరిధిలోకి వచ్చారు. ఈ చారిత్రక నిర్ణయం ఐఎఫ్డబ్ల్యూజే, టీజేయు పోరాటాల ఫలితమని సంఘాలు పేర్కొన్నాయి. ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య, సెక్రటరీ జనరల్ పరమానంద్ పాండే, అలాగే తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఈ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వారు ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ మీడియా, టీవీ, రేడియో పాత్రికేయులను కూడా వర్కింగ్ జర్నలిస్ట్‌లుగా గుర్తించడం వల్ల పాత్రికేయ రంగం మొత్తం విస్తృత రక్షణలోకి వచ్చింది. ఇప్పటి వరకు వార్తాపత్రికలు, ప్రింట్ మీడియా, వార్తా సంస్థలకు మాత్రమే పరిమితమైన వర్కింగ్ జర్నలిస్ట్ నిర్వచనం ఇప్పుడు మూడు కొత్త విభాగాలను కూడా కలుపుకుంది. దీంతో ఆన్‌లైన్ పోర్టల్స్, ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో స్టేషన్లలో పనిచేసే జర్నలిస్టులందరికీ అధికారిక గుర్తింపు లభించింది. నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు అమలు కావడంతో జర్నలిస్టులకు పలు హక్కులు చట్టబద్ధం అయ్యాయి. వేజ్ కోడ్ ద్వారా కనీస వేతనం, సకాలంలో జీతం, బోనస్, అలవెన్సులు వంటి హక్కులు స్పష్టత చెందాయి. సోషల్ సెక్యూరిటీ కోడ్ ద్వారా ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, మెటర్నిటీ బెనిఫిట్స్ వంటి సౌకర్యాల అర్హత పెరిగింది. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ద్వారా అన్యాయంగా తొలగింపులు, వివాద పరిష్కార విధానాల పై రక్షణ లభిస్తుంది. సురక్షిత పనివాతావరణానికి సంబంధించిన నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. ఐఎఫ్డబ్ల్యూజే మరియు టి జే యు ఎన్నేళ్లుగా డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు చట్టపరమైన స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పోరాటం చేస్తున్నాయి. పలు లేఖలు, ధర్నాలు, చర్చలు, పార్లమెంటరీ కమిటీలకు సూచనలు వంటి చర్యలు ఈ మార్పుకు పునాది వేశాయి. ఈ నిర్ణయం వల్ల వేతనాలు, కాంట్రాక్టులు, పని గంటలు, ఏమాత్రం భద్రత లేని రిస్క్ రిపోర్టింగ్‌లలో కూడా నియమాలు బలపడతాయి. ఛానెల్లు, డిజిటల్ పోర్టల్స్ ఇష్టారీతిలో కాంట్రాక్టులు పెట్టడం కష్టమవుతుంది. పాత్రికేయ యూనియన్ల బలం కూడా పెరుగుతుంది. అయితే అమలు విషయంలో ఇంకా కొన్ని సవాళ్లు ఉన్నాయని నిపుణుల అభిప్రాయం. రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత నియమాలు తీసుకురాగానే అసలు ప్రయోజనం అందుతుందని వారు చెబుతున్నారు. డిజిటల్ మీడియాలో ఇంటర్న్, ఫెలో, ఫ్రీలాన్స్ విధానాలపై స్పష్టత అవసరం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టీజేయూ పేర్కొంది. డిజిటల్ మీడియా జర్నలిస్టులు సంఘటితమై హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చింది.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న బేరీ రామచంద్ర యాదవ్





మేకార్తి దినపత్రిక నవంబర్ 28

ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం మరియు బిసి నాయకులు కార్యకర్తలు అభిమానులు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని స్పీకర్ గడ్డం ప్రసాద్ తన చాంబర్లో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. బుధవారం 26 నవంబర్ న నవీన్ యాదవ్ ని ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ చాంబర్లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు , జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి , ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య , మంత్రులు శ్రీధర్ బాబు, అజహారుద్దీన్ మరియు నవీన్ నాన్న చిన్న శ్రీశైలం యాదవ్ సమక్షంలో నవీన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడంజరిగింది .అనేకమంది ప్రజానీకం, అభిమానుల మధ్య ప్రమాణస్వీకారం కు వెళ్లిన నవీన్ కుమార్ యాదవ్ అభిమానుల ఉద్దేశించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ నాపై విశ్వాసంతో , నమ్మకంగా అత్యధిక భారీమెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జూబ్లీహిల్స్ ప్రజానీకానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అభివృద్ధి ఏ రకంగా జరగాలో అందరి ప్రజలతో చర్చించుకుంటూ పెద్దల సహకారంతో సేవా భావంతో ముఖ్యంగా పేదలకు దగ్గరగా వెళ్లి సేవ చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్న శ్రీశైలం యాదవ్ నవీన్ తండ్రి మరియు బేరి రామచంద్ర యాదవ్ ఎంతోమంది పెద్దలు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూమన్న శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించడం జరిగింది . ముఖ్యంగా అసెంబ్లీ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ఊరేగింపులో అన్ని బీసీ సంఘాలు బిసి కుల సంఘాలు వారితో పాటు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీలందరినీ కూడా పరిగణలోకి తీసుకోవాలని గాంధీ భవన్లోకి పంపించడం జరిగింది. కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ కార్యాలయ ప్రాంగణమంతా బాణసంచా పటాకాలు కాలుస్తూ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని గాంధీభవన్లోకి ఆహ్వానించడం గొప్ప విశేషం. బీసీ నాయకులంతా జూబ్లీహిల్స్ లో మా బీసీ నాయకుడు ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ గెలుపు బీసీలకు ఊపు ఉత్సవాన్ని ఇచ్చింది అని కొనియాడుతూ,బీసీ లో ఐక్యత వర్ధిల్లాలి బీసీల ఉద్యమం విజయవంతం కావాలి జై బీసీ బీసీల రాజ్యం కావాలి బహుజన రాజ్యమే ముఖ్య ఉద్దేశంతో ముందుకు.... ముందుకు ...గట్టి నినాదాలతో జై కొడుతూ అభినందిస్తూ నవీన్ యాదవ్ కు అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది గాంధీభవన్ ప్రాంగణమంతా బీసీ జిందాబాద్ నవీన్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి బీసీల రాజ్యమే ఏకైక మార్గం ఏకైక బాట అని ప్రతి ఒక్కరు నినదించడం కన్నుల పండుగలాగ కనబడింది ఇందులో బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అన్న చిన్న శ్రీశైలం యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ హరికృష్ణ చారి, కనక చారి , రాజు బట్రాజు శేరిలింగంపల్లి, కూకట్పల్లి, కెపిహెచ్బి, కెపిహెచ్‌బి నాగరాజు యాదవ్ బృందం,అనేక మంది బీసీ నాయకులు వెంకటయ్య చేవెళ్ల కృష్ణ యాదవ్, కందాడ ఎంపీపీ రవీందర్ యాదవ్, శ్రీపురం హరికృష్ణ చారి బిసి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, బటరాజుల సంఘం బంటు రాజు వెంకటసుబ్బయ్య, అభిమానులు పాల్గొని ప్రమాణ స్వీకార ఊరేగింపు జయప్రదం చేయడం జరిగింది.

# సమన్వయంతో పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలికవుతుంది : ఎమ్మెల్యే జారే

మేకార్తి దినపత్రిక నవంబర్ 28



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని చంద్రుగొండ మండలంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నాయకులతో సమావేశమైనారు. మరియు అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

మేకార్తి దినపత్రిక నవంబర్ 28





గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేనులో భాగంగా బగారా అన్నం, తోటకూర పప్పు వండినట్లుగా వంట సిబ్బంది తెలుపగా ఆహారపదర్థాలను తనిఖీ చేశారు. బాగరా అన్నం నాణ్యత సరిగ్గా లేనందున వంట సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే పెడుతున్నారా అని బాగారా అన్నం లో ఎలా చేస్తారో తెలీదా అని మండిపడ్డారు. పిల్లలకు పౌష్టికాహారం అందించకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ మరియు ఫుడ్ చెకింగ్ టిచర్ పైన మండిపడ్డారు. కామన్ డైట్ మెనూ పాటించాలని రోజు మధ్యాహ్న భోజన వంట ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏ తరగతి, ఆహారం ఎలా ఉంది, నిన్న – నేడు ఏం తిన్నారు, రుచి ఎలా ఉంది అని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం కడుపునిండా తినాలని అప్పుడే శారీరకంగా బలంగా ఉంటారని పిల్లలకు సూచించారు. చదువు, ఆహారం విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# బీసీల హక్కులను కాలరాస్తున్న బీజేపీ మరియు రేవంత్ సర్కార్..... సిందం శ్రీకాంత్

మేకార్తి దినపత్రిక నవంబర్ 28



కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు విద్యా ,ఉపాధి, కాంట్రాక్ట్, మరియు రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి, ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగ సవరణ దిశగా ప్రయత్నాలు చేయకుండా చెల్లని జీవో మరియు ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ బిసి వర్గాలని మోసం చేశారని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరియు న్యాయవాది సిందం శ్రీకాంత్ ఆరోపించారు. ఇప్పుడు అది చాలా అన్నట్టుగా ఇంకొక అడుగు ముందుకు వేసి ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా, విడుదల చేసిన నోటిఫికేషన్ లో, ఇప్పుడు అమల్లో ఉన్నటువంటి 25 శాతం కోట అమలు చేయకుండా కేవలం 17.08 శాతం సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించి అన్యాయం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పైసాచికంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న బీసీలనీ ముఖ్యమంత్రిని చేస్తాం,మేము పక్షపాతి అని సొంత డబ్బా కొట్టుకునే బిజెపి పార్టీ నోరు మెదపట్లేదని శ్రీకాంత్ ప్రశ్నించారు, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఉన్న ఏమాత్రం ఉపయోగం లేదు అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు న్యాయంగా రావాల్సిన కోటాను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రజలు సరియైన గుణపాఠం చెప్తారని ఆయనే హెచ్చరించారు.

# ఘనంగా మితాన్ష్ వర్మ జన్మదిన వేడుకలు



మేకార్తి దినపత్రిక నవంబర్ 28

మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్లో ములకలపల్లి చెందిన భాస్కరని అయ్యప్ప రాజు కుమారుడు మితాన్ష్ వర్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరాటి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు నిండు నూరేళ్ళు ఇవ్వాలని మీరు ఎప్పుడూ సంతోషంగా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్దం దీపక్, అనుముల సాయి, నుపా రవిచంద్ర, ఇమాన్యుల్, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వక పిర్యాదు

మేకార్తి దినపత్రిక నవంబర్ 28

ఖానామేట్ సర్వేనెంబర్ 41/ 12 41/13. ప్లాట్ నెంబర్ 7. 8.9 సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్. లో అక్రమంగా మూడు ఫ్లోర్లు స్లాబ్లు వేసి నిర్మిస్తున్నారు.ప్రభుత్వ భూమిలో. యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను ఆపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని శేరిలింగంపల్లి తహసిల్దార్ కి గురువారం రోజు స్థానికులు సయ్యద్ కరీం బృందం తదితరులు లిఖిత పూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పనులను ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమం చేపడతాం అని స్థానికులు ఈ సందర్భంగా తెలియజేశారు



## సొంత గూటికి మాజీ జడ్పీ టి సి ఆంజనేయులు..



మేకార్తి దినపత్రిక నవంబర్ 28

హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన పొట్లచెరువు ఆంజనేయులు మాజీ జెడ్పీ టి సి సొంత గూటికి) బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఆయన తన అనుచరులతో కలిసి గురువారం హైదరాబాద్, మాదాపూర్ లో మాజీ మంత్రి హరీష్ రావు,నర్సాపూర్ ఎమ్మెల్యేసునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.హరీష్ రావు వారికి పార్టీ కండువా లు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాసాల మాజీ సర్పంచి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,నరసింహ రెడ్డి,కొన్నా ల నరసింహ రెడ్డి,కాసాల మాజీ సర్పంచి రాం రెడ్డి,ఇబ్రాహీం కిషోర్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## నా మానేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

మేకార్తి దినపత్రిక నవంబర్ 28

హత్నూర మండలం లోని పలు నామినేషన్ కేంద్రాలను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బోర్పట్ల, కాసాల,దౌల్తాబాద్, హత్నూర తదితర గ్రామాలలో నీ నామినేషన్ కేంద్రాలను సందర్శించి కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని స్తానిక ఎస్పై శ్రీధర్ రెడ్డి కి సూచించారు. స్తానిక ఎన్నికల్లో బాగంగా హత్నూర మండలంలోని ఆయా నామినేషన్ కేంద్రాలను సందర్శించి , కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.శాంతి భద్రత ల విషయంలో నామినేషన్ కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలు నిలపాలని సూచించారు.కేంద్రాల వద్ద సబ్ ఇన్స్పెక్టర్ స్తాయి అధికారిని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు



## హత్నూర మండలంలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ



మేకార్తి దినపత్రిక నవంబర్ 28

సంగారెడ్డి జిల్లాలోని మొదటి విడత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది. మొదటి విడత మండలాల్లో ఉన్న హత్నూర మండలంలో నామినేషన్ల ప్రక్రియ స్వీట్ అందుకుంది. ఈరోజు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు, వాడు మెంబర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. వీటిలో గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్లు 20 మంది వేయగా, వార్డ్ మెంబర్ అభ్యర్థులు 29 మంది అభ్యర్థులు వేశారని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి హత్నూర మాజీ ఎంపీపీ సతీమణి అయిన వాయిలాల సంగీత సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## జనగామ డిసిసి డాక్టర్స్ సెల్ చైర్మన్ గా ఎడెల్లి సంతోష్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 28
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ జిల్లా మెడికల్%డ%హెల్త్ వింగ్ విభాగానికి డాక్టర్స్ సెల్ చైర్మన్ గా చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ ఎడెల్లి సంతోష్ కుమార్ ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. శు క్రవారం గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు చేతుల మీదుగా సంతోష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షులకు,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, నియోజవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి





మేకార్తి దినపత్రిక నవంబర్ 28

2 వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 మొదటి విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల్లో అక్కారం, జగదేవ్ పూర్, గొల్లపల్లి క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కారం క్లస్టర్ లో అక్కారం, శ్రీ గిరిపల్లి, ధాతర్ పల్లి గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని జగదేవ్ పూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జగదేవ్ పూర్ క్లస్టర్ లో జగదేవ్ పూర్, పిర్లపల్లి, ధర్మారం గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గొల్లపల్లి క్లస్టర్ లో గొల్లపల్లి, కొండాపూర్, దౌలాపూర్ గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలకు ఈనెల 25 సాయంత్రం షెడ్యూల్ ప్రకటన చేసింది. మన జిల్లాలో 3 విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి విడతలో దౌల్తాబాద్, రాయపోల్, మార్కుక్, ములుగు, గజ్వేల్, జగదేవ్ పూర్, వర్గల్ మండలాలలో 163 గ్రామపంచాయతీ లు 1432 వార్డులకు 44 క్లస్టర్ లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. స్టేజి 1 స్టేజి 2 అధికారులను ఎంపిక చేసి వారికి శిక్షణ అందించడం జరిగిందని నామినేషన్లు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతి 3 రోజుల పాటు మొదటి నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ ప్రక్రియకు ఆయా మండల ఎంపిడిఓ లు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని ఆయా క్లస్టర్ లలో అన్ని సౌకర్యాలు అందించామని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతిదీ క్లుప్తంగా తనికి చేశాకే స్లిప్ అందజేయాలని స్టేజ్ 1, 2 అర్ఓ లను ఆదేశించారు. నామినేషన్ అభ్యర్థులకు సహాయం కోసం అన్ని క్లస్టర్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. క్లస్టర్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మార్కింగ్ చేసి ముగ్గురిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించాలని క్లస్టర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఆయా మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# అంకితభావంతో ప్రమాణ స్వీకారం చేసిన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు





**- రమేష్ నాయుడు ఎంపికతో తెలుగు తమ్ములలో ఉత్సాహం**

మేకార్తి దినపత్రిక నవంబర్ 28

సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా చప్పిడివాళ్ళ పల్లెకు చెందిన చప్పిడి రమేష్ నాయుడును అధిష్టానం బుధవారం రాత్రి ఎంపిక చేసింది దీంతో ఆయన అభిమానులు అర్ధరాత్రి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు అలాగే మండల జనరల్ సెక్రెటరీగా బాగంపల్లి కు చెందిన మైనార్టీ నాయకుడు యూసుఫ్ నుఎంపిక చేశారు.గురువారం రాజంపేట ఏ బి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు పరిశీలకులు చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ తన తండ్రి మాజీ సర్పంచ్ గా తల్లి మాజీ ఎంపీటీసీ గా రాజకీయ వారసు లుగా తన అన్న మహేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి కష్ట కాలంలో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నామని ప్రజల విశ్వాసంతో అధిష్టానం మద్దతుతో తనకు ఈ మండల అధ్యక్షపదవి వరించిందని దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు న్యాయం చేసి పార్టీని ప్రతిష్ట చేస్తానని అలాగే నాకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులకు మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లిన సుండుపల్లి టిడిపి శ్రేణులు తన సోదరుడు మహేష్ నాయుడు తో కలిసి రాజంపేట లో ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక వాహనాలలో బాణసంచా కాలుస్తూ భారీగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చప్పిడి అభిమానులు తరలివెళ్లారు

# నూతన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సత్యం శ్రీరంగం



మేకార్తి దినపత్రిక నవంబర్ 28

" డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." " జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత లోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు: తొలి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

**– సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**



కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు మొదటి విడతలో చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సందర్శన పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారంనాడు సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమలు, బైండోవర్ చర్యలుఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రామడుగు (రాజు ), గంగాధర (వంశీకృష్ణ), చొప్పదండి (నరేష్ రెడ్డి ) తో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం.. జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.. కోడె రమేష్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**



భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో గురువారం రోజు మండల సమావేశం నిర్వహించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు , మండల అధ్యక్షుడు కోడె రమేష్ , దేవేందర్ యాదవ్, మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారి వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పి భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ వార్డ్ సభ్యుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై మన అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామపంచాయతీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలను ఇస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏలేందర్ మోహన్ నర్సింలు సీనియర్ నాయకులు పత్తి స్వామి గంట అశోక్ నాగరాజుగౌడ్ దేవేందర్ గౌడ్ స్వామి రాజు నర్సింలు మురళీ గౌడ్ రవీందర్ సత్యం సంతోష్ రమేష్ శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ నాయక్ బాలయ్య పూల్య నాయక్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ చారి రాజు అంజన్ రావు శంకర్ నవీన్ మహేష్ యాదవ్ రాకేష్ ప్రసాద్ అరవింద్ నవీన్ రాజేష్ అనిల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ శ్రీ చైతన్య విద్యార్థుల రాజ్యాంగ దినోత్సవ అవగాహన ర్యాలీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**




రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పట్టణంలోని పురవీధుల గుండా ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి. రాము మాట్లాడుతూ ఖారత రాజ్యంగం గొప్పతనాన్ని వివరిస్తూ మన రాజ్యాంగం ప్రపంచంలో చాలాగొప్పదని, అత్యంత ప్రతిభావంతంగా కాలనుగుణంగా, మార్పులు చేసుకునేవిధంగా ఉన్నదని, అలాగే ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ భారతీయుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ సౌభ్రాతృత్వం, ధర్మం, న్యాయం, హక్కులు విధుల పట్ల అవగాహన కలిగిఉండాలని, మంచి స్వేచ్ఛను కలిగిఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ విజయ్, ప్రైమరీ ఇన్చార్జీలు మమత, లహారిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**– అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి**
**– డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**



సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులకు పోలీసుల సూచనలు అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి.. ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి.. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి.వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలి.. నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదు.. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును.. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుంది.మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ నేడు ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు . కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి రాములుతో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం ఉన్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

**– సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**



జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి రాష్ట్ర రాజధాని వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో విశేష ఆదరణ పొందింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందారు.మొన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల అభిమానానికి నిదర్శనం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ముప్పై ఏళ్లుగా ఎమ్మెల్యే లేని లోటును భర్తీ చేస్తూ రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు విస్తృతం చేయడం, సంక్షేమ పథకాలతో సమాంతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల మన్నన పొందుతున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీకి చెందినదే. గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసింది. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులు, యువత, కార్మికులు, కర్షకులు, రైతులు, దళితులు, బీసీలు ఇలా అనేకవర్గాలకు ఇబ్బందులు కలిగించడంతో ప్రజా విశ్వాసం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రతి పక్షం చేస్తున్న విమర్శలు ప్రజలను ప్రభావితం చేయడం లేదు. రాష్ట్రంలో ప్రజా పాలన అమలు అవుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పట్ల అభిమానాన్ని చూపుతున్నారు వారు వ్యాఖ్యానించారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**– నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

**నవంబర్ 27 న్యాయం న్యూస్ :**



గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు.తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# రామగుండం కార్పొరేషన్ 8వ కాలానికి వర్తిస్తుందా లేదా?

**– రోడ్లమీద షాపులను బయటికి తరలించాలని ఎమ్మెల్యే సూచించిన కూడా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**
**– నామమాత్రపు పనులతో మళ్లీ అక్కడే ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి .**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 28**

రోడ్లమీద వైన్ షాప్ లు ఉండొద్దని ఎమ్మెల్యే పదేపదే చెబుతున్నా ఎక్సైజ్ అధికారులు పెడచెవిన పెట్టి షాపు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. నామమాత్రంగా కొంచెం గోడలను కూలగొట్టి యధావిధిగా వైన్ షాపును అక్కడే ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతమంది వినతి పత్రాలు ఇచ్చిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని హనుమాన్ నగర్ వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల తెలంగాణలో పెరుగుతున్న మద్యం దుకాణాలపై హైకోర్టు సీరియస్ అవుతూ ఇలాగే కొనసాగితే తెలంగాణ పేరు మార్చాల్సి వస్తుందని. మద్యం దుకాణాలు రోడ్లపైనే విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తుండడం వల్ల హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం జరిగిందని అయితే రాష్ట్రంలో మద్యం వినియోగం దుకాణాల సంఖ్య విషయంలో అనధికార బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పరిమిట్ రూంల విషయంలో నిర్మూలించే నిర్ణయాలు తీసుకోవడం లేదని. హనుమాన్ నగర్ లోని వాటర్ ట్యాంక్ చౌరస్తాలో గల ఇప్పుడు 56 డిజిట్ నెంబరు కొత్తగా వచ్చేది 54 గజిట్ నెంబరు ద్వారా షాపును ఏర్పాటు చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు షాపుకు రోడ్డుకు మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్ రూల్స్ ప్రకారం ఉందా లేదా అనేది నిర్ణయించాలని హనుమాన్ నగర్ వాసులు కోరారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com